# పర్యావరణ పరిరక్షణ

## విపత్తు నిర్వహణ - సుస్థిరాభివృద్ధి

### నమూనా ప్రశ్నలు

**1.** బాలియపాల్ పర్యావరణ ఉద్యమం దేనికి సంబంధించింది?

1) క్షిపణులు 2) అణుధార్మికత 3) పారిశ్రామిక 4) రసాయనిక

**2.** ఏ సంవత్సరం నుంచి ఆంధ్రప్రదేశ్ విద్యా ప్రణాళికలో విపత్తు నిర్వహణను పాఠ్యాంశంగా చేర్చారు?

1) 2011 - 12 2) 2012 - 13 3) 2013 - 14 4) 2014 - 15

**3.** 2019, ఫిబ్రవరి 20 నుంచి దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చిన జాతీయ అత్యవసర ప్రతిస్పందన వ్యవస్థలో 112 సర్వీస్ కిందివాటిలో దేనికి సంబంధించింది?

ఎ) పోలీస్ బి) అగ్నిమాపక సి) ఆరోగ్య డి) మహిళా హెల్ప్‌లైన్

1) ఎ, బి మాత్రమే 2) సి, డి మాత్రమే 3) ఎ, బి, సి మాత్రమే 4) ఎ, బి, సి, డి అన్నీ

**4.** నేషనల్ డిఫెన్స్ సర్వీస్ కళాశాల ఎక్కడ ఉంది?

1) అహ్మదాబాద్ 2) నాగ్‌పుర 3) పుణె 4) దిల్లీ

**5.** ఏ రాష్ట్రాల వరదలకు సంబంధించిన జిల్లా స్థాయి వైపరీత్య అట్లాస్‌ను ఇస్రో రూపొందించింది?

1) తెలంగాణ 2) ఉత్తర్ ప్రదేశ్ 3) కేరళ 4) ఆంధ్రప్రదేశ్

**6.** భారతదేశంలో 'రిమోట్ సెన్సింగ్' కార్యకలాపాలు ఎప్పటి నుంచి ప్రారంభమయ్యాయి?

1) 1972 2) 1982 3) 1988 4) 1996

**7.** జీవవైవిధ్య పరిరక్షణలో గ్లోబల్ టైగర్ ఫోరమ్ ప్రకారం భారతదేశంలో అత్యల్పంగా పులులు ఉన్న రాష్ట్రం?

1) కర్ణాటక 2) ఉత్తరాఖండ్ 3) మిజోరం 4) మణిపూర్

**8.** కింది సుస్థిరాభివృద్ధి తీర్మానాలను, అవి జరిగిన ప్రాంతాలతో జతపరచండి.

| అంశం | ప్రాంతం |
|---|---|
| i. ఎజెండా - 21 | ఎ) న్యూయార్క్ |
| ii. మొదటి సుస్థిరాభివృద్ధి సమావేశం | బి) జోహెన్స్‌బర్గ్ |
| iii. సుస్థిరాభివృద్ధి లక్ష్యాల తీర్మానం | సి) రియో-డి-జెనీరో |
| | డి) స్టాక్‌హోం |

| | i | ii | iii |
|---|---|---|---|
| 1) | ఎ | బి | సి |
| 2) | సి | బి | ఎ |
| 3) | డి | సి | బి |
| 4) | బి | సి | డి |

**9.** ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో జీవవైవిధ్యంలో ఎన్ని జంతుపరజాతులు ఉన్నాయి?

1) 2800 2) 5757 3) 4563 4) 5747

**10.** వేటిని శుద్ధి చేయడానికి హాలోజెన్ బిళ్లలను ఉపయోగిస్తారు?

1) చమురు 2) నీరు 3) పాలు 4) కాలుష్యం

R-9,16-3-19

**11.** అంతర్జాతీయ మూడో విపత్తు తీవ్రత తగ్గింపు సదస్సును ఐక్యరాజ్య సమితి ఇటీవల ఎక్కడ నిర్వహించింది?

1) కొటావిసా 2) సెండాయ్ 3) కొబే 4) బాన్

**12.** ఏ రకమైన విస్ఫోటనం వల్ల న్యూట్రాన్లు, గామా తరంగాలు విడుదలవుతాయి?

1) రసాయనిక 2) పారిశ్రామిక 3) కిరణధార్మిక 4) జీవధార్మిక

**13.** కిందివారిలో ఎవరు క్యాబినెట్ కమిటీ ఆన్ సెక్యూరిటీకి పదవిరీత్యా ఛైర్మన్‌గా వ్యవరిస్తారు?

1) క్యాబినెట్ కార్యదర్శి 2) ప్రధాన మంత్రి

3) హోం మంత్రి 4) రక్షణ మంత్రి

**14.** 2018 ప్రకారం కేంద్ర ప్రభుత్వం మొత్తం 36 రాష్ట్ర, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఎన్నింటిని విపత్తు నిర్వహణ ప్రాంతాలుగా గుర్తించింది?

1) 22 2) 25 3) 27 4) 29

**15.** కింది విపత్తు అంశాలు, అవి ఉద్భవించిన భాషలను జతపరచండి.

| అంశం | భాష |
|---|---|
| i) డిజాస్టర్ | ఎ) గ్రీక్ |
| ii) టోర్నడో | బి) జపనీస్ |
| iii) సునామీ | సి) స్పానిష్ |
| vi) సైక్లోన్ | డి) ఫ్రెంచ్ |
| | ఇ) అరబిక్ |

| | i | ii | iii | iv |
|---|---|---|---|---|
| 1) | ఎ | బి | సి | డి |
| 2) | ఎ | బి | సి | ఇ |
| 3) | డి | ఇ | బి | సి |
| 4) | డి | సి | బి | ఎ |

**16.** 'అవర్ కామన్ ఫ్యూచర్' అనే నివేదికలో సుస్థిరాభివృద్ధి గురించి తెలియజేసిన శాస్త్రజ్ఞుడు?

1) డాలీ 2) బ్రుంట్‌లాండ్ 3) స్ట్రాంగ్ 4) కార్సన్

**17.** చార్లెస్ హెల్టన్ ప్రకారం జీవ పిరమిడ్ కింది నుంచి పైకివెళుతున్న కొద్దీ ఉత్పత్తి ప్రవాహ స్థాయి అనేది?

1) తగ్గుతుంది 2) పెరుగుతుంది 3) స్థిరంగా ఉంటుంది 4) మార్పు ఉండదు

**18.** 2016 జాతీయ విపత్తు నిర్వహణ ప్రణాళిక (NDMP) ప్రకారం కిందివాటిలో తప్పుగా ఉన్న జతను గుర్తించండి.

1) కరవులు - 68% సంభవిస్తున్నాయి

2) భూకంపాలు - 59% సంభవిస్తున్నాయి

3) వరదలు - 12% సంభవిస్తున్నాయి

4) చక్రవాతాలు - 15% సంభవిస్తున్నాయి

**19.** కిందివాటిలో సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో భాగం కానిది?

1) శిశు మరణాలను తగ్గించడం

2) అంతర్జాతీయ శాంతి, న్యాయం

3) సముద్ర వనరులు, జీవులు

4) వాతావరణ మార్పులు, వాటి ప్రభావం

**20.** 2016, అక్టోబరు 15న జరిగిన కిగాలి ఓజోన్ తరుగుదల సదస్సు ఒప్పందం ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?

1) 2017, జనవరి 1 2) 2018, జనవరి 1 3) 2019, జనవరి 1 4) 2020, జనవరి 1

**21.** కిందివాటిని జతపరచండి.

| అంశం | రోజు |
|---|---|
| i) సునామి అవగాహన దినోత్సవం | ఎ) మే 22 |
| ii) జాతీయ విపత్తు అవగాహన దినోత్సవం | బి) అక్టోబరు 13 |
| iii) అంతర్జాతీయ విపత్తు అవగాహన దినోత్సవం | సి) అక్టోబరు 29 |
| iv) జీవవైవిధ్య దినోత్సవం | డి) నవంబరు 5 |

| | i | ii | iii | iv |
|---|---|---|---|---|
| 1) | ఎ | బి | సి | డి |
| 2) | డి | సి | బి | ఎ |
| 3) | ఎ | బి | డి | సి |
| 4) | డి | సి | ఎ | బి |

**22.** ఐక్యరాజ్య సమితి అనుబంధ సంస్థ అయిన ప్రపంచ వాతావరణ సంస్థ ప్రకారం ప్రపంచంలో సంభవించే విపత్తుల అంచనాలను జతపరచండి.

| విపత్తు | అంచనా శాతం |
|---|---|
| i) వరదలు | ఎ) 21% |
| ii) తుపాన్లు | బి) 30% |
| iii) కరవులు | సి) 08% |
| iv) భూకంపాలు, సునామీ | డి) 19% |
| | ఇ) 15% |

| | i | ii | iii | iv |
|---|---|---|---|---|
| 1) | ఎ | బి | సి | డి |
| 2) | ఇ | డి | సి | బి |
| 3) | డి | సి | ఎ | బి |
| 4) | బి | ఎ | డి | సి |

**23.** ఇటీవల భారత ప్రభుత్వం 2015, జులైలో తొలి భూకంపాల హెచ్చరిక కేంద్రాన్ని ఎక్కడ ఏర్పాటు చేసింది?

1) ఉత్తర్ ప్రదేశ్ 2) ఉత్తరాఖండ్ 3) బిహార్ 4) ఝార్ఖండ్

**24.** నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (NRSC) భూతల కేంద్రం (Earth Station) ఎక్కడ ఉంది?

1) జోధ్‌పూర్ 2) శ్రీహరికోట 3) షాద్‌నగర్ 4) నాగ్‌పుర

**25.** ఉష్ణమండల చక్రవాతాల వర్గీకరణ, వేగాలను జతపర్చండి.

| వర్గీకరణ | వేగం (కి.మీ./గం) |
|---|---|
| i) వాయుగుండం | ఎ) 89 - 118 |
| ii) తీవ్ర వాయుగుండం | బి) 62 - 88 |
| iii) తుపాను స్ట్రామ్ | సి) 50 - 61 |
| iv) తీవ్ర తుపాను స్ట్రామ్ | డి) 31 - 49 |

| | i | ii | iii | iv |
|---|---|---|---|---|
| 1) | ఎ | బి | సి | డి |
| 2) | డి | సి | బి | ఎ |
| 3) | ఎ | బి | డి | సి |
| 4) | డి | బి | సి | ఎ |

**26.** భూకంపాల ప్రభావం, వాటి ఫలితాలను పరిగణించి సరైన వాటిని సూచించండి.

ఎ) భూకంపాలు అన్ని వేళల్లో వస్తాయి.

బి) భూకంపాల వల్ల మానవ నష్టం అత్యధికంగా ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల మధ్య ఉంటుంది.

సి) భూకంపాలు సునామీలకు దారి తీస్తాయి.

డి) భూకంపాలు తరచుగా సంభవిస్తుంటాయి.

1) ఎ, బి 2) ఎ, బి, సి 3) ఎ, సి, డి 4) ఎ, బి, సి, డి

**27.** ఆసియా విపత్తు నిర్వహణ ప్రతిస్పందన సంస్థ ఎక్కడ ఉంది?

1) కాబే 2) బ్యాంకాక్ 3) జెనీవా 4) కాఠ్మాండూ

**28.** అంతర్జాతీయ సౌర కూటమి వ్యవస్థాపక సదస్సు 2018, మార్చి 11న ఎక్కడ జరిగింది?

1) న్యూదిల్లీ 3) సింగపూర్ 2) బాలి 4) బీజింగ్

**29.** కిందివాటిని జతపర్చండి.

| **చట్టాలు** | **ఆమోదించిన సం.** |
|---|---|
| i) ధ్వని కాలుష్య నివారణ చట్టం | ఎ) 2000 |
| ii) జీవ వైవిధ్య చట్టం | బి) 2002 |
| iii) వ్యర్థాల పునరుత్పత్తి చట్టం | సి) 2003 |
| iv) జాతీయ హరిత ట్రైబ్యునల్ చట్టం | డి) 2010 |

| | i | ii | iii | iv |
|---|---|---|---|---|
| 1) | ఎ | బి | సి | డి |
| 2) | డి | సి | బి | ఎ |
| 3) | ఎ | బి | డి | సి |
| 4) | డి | సి | ఎ | బి |

**30.** భూ ఉపరితలంపై ఆమ్ల వర్షాలు కురవడానికి ప్రధాన కారణమైన వాయువుల మిశ్రమాల్లో సరైన దాన్ని సూచించండి.

ఎ) నైట్రోజన్ ఆక్సైడ్ బి) సల్ఫర్ డై ఆక్సైడ్

1) ఎ సరైంది 2) బి సరైంది

3) ఎ, బి సరైనవి 4) ఎ, బి సరికావు

**31.** జాతీయ కాలుష్య నియంత్రణ మండలి ప్రకారం ధ్వని కాలుష్యంలో భాగంగా ఆసుపత్రుల వద్ద అంగీకరించే శబ్ద స్థాయి ఏ పరిధిలో ఉండాలి?

1) 10 - 20 డీబీ 2) 20 - 30 డీబీ

2) 30 - 40 డీబీ 4) 40 - 50 డీబీ

**32.** కిందివాటిలో వేసవి కాలంలో ఉష్ణోగ్రతలను సూచికల ద్వారా వివిధ రంగుల్లో తెలుపుతారు. వాటిలో తప్పు జతను గుర్తించండి.

1) ఎరుపు రంగు - అత్యంత తీవ్రమైన ఉష్ణోగ్రతలు

2) నారింజ - అధిక ఉష్ణోగ్రతలు

3) పసుపు రంగు - చల్లని ప్రదేశాలు

4) తెలుపు రంగు - సాధారణ ఉష్ణోగ్రతలు

**33.** 1986లో అమెరికాకు చెందిన ఏ శాస్త్రజ్ఞుడు జీవవైవిధ్యం అనే పదాన్ని ప్రతిపాదించాడు?

1) వాల్టర్ రోసన్ 2) బ్రిట్‌లాండ్ 3) జెమ్స్ స్టెయినర్ 4) కార్సన్

**34.** అంతరించిపోయే జీవులను ప్రచురించడానికి ఉపయోగించే "రెడ్ డేటా బుక్" వేటి నిర్వహణలో ఉంటుంది?

1) IUCN 2) WWF 3) IBWL 4) CITES

**35.** 'జంగల్ బచావో' పర్యావరణ ఉద్యమం ఏ రాష్ట్రంలో జరిగింది?

1) ఉత్తరాఖండ్ 2) ఉత్తర్ ప్రదేశ్ 3) ఝార్ఖండ్ 4) రాజస్థాన్

**36.** విపత్తు ప్రమాదం సంభవించినప్పుడు ప్రథమ చికిత్స పరిశీలన DRABC ని అనుసరిస్తారు. ఇందులో 'D' దేన్ని సూచిస్తుంది?

1) ప్రమాద పరిశీలన 2) ప్రతిస్పందన పరిశీలన
3) వాయుమార్గ పరిశీలన 4) శ్వాస పరిశీలన

**37.** విపత్తు వల్నరబులిటీ అట్లాస్‌ను ఎప్పుడు రూపొందించారు?

1) 1988 2) 1990 3) 1995 4) 2005

**38.** దేశంలో మొదటి విపత్తు నిర్వహణ శాఖను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రాష్ట్రం ఏది?

1) బిహార్ 2) ఉత్తరాఖండ్ 3) గుజరాత్ 4) ఆంధ్రప్రదేశ్

**39.** ఏ పంచవర్ష ప్రణాళిక కాలంలో 'విపత్తు నిర్వహణ అదుపు'పై వివరణ పత్రాన్ని విడుదల చేశారు?

1) తొమ్మిదో ప్రణాళిక 2) పదో ప్రణాళిక
3) పదకొండో ప్రణాళిక 4) పన్నెండో ప్రణాళిక

**40.** కింది ఏ దేశంలో సాధారణంగా భూకంపాలు సంభవించడానికి అవకాశం ఉండదు?

1) చిలీ 2) ఆస్ట్రేలియా 3) హవాయి 4) మెక్సికో

**41.** 2015 న్యూయార్క్ సాధారణ సభలో మొత్తం ఎన్ని సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను ప్రకటించింది?

1) 10 2) 15 3) 17 4) 18

**42.** యూఎన్‌వో సాధారణ సభ 2015, సెప్టెంబరులో 70వ సదస్సులో కిందివాటిలో ఏ తీర్మానాన్ని ప్రకటించింది?

1) మిలీనియం అభివృద్ధి లక్ష్యాలు 2) వాతావరణ మార్పు లక్ష్యాలు
3) సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు 4) విపత్తు తగ్గింపు లక్ష్యాలు

**43.** సుస్థిరాభివృద్ధిపై మొదటి సదస్సును ఎక్కడ నిర్వహించారు?

1) రియో - డి - జెనిరో 2) జోహెన్స్‌బర్గ్
3) స్టాక్‌హోం 4) సెండాయ్

**44.** ఏ నదిపై తెహ్రిడ్యామ్ నిర్మాణానికి వ్యతిరేకంగా ఉద్యమం జరిగింది?

1) నర్మద 2) గంగ 3) భగీరథీ 4) యమున

## సమాధానాలు

1-1; 2-1; 3-4; 4-2; 5-4; 6-3; 7-3; 8-2; 9-2; 10-2; 11-2; 12-3; 13-2; 14-3; 15-4; 16-2; 17-1; 18-4; 19-1; 20-3; 21-2; 22-4; 23-2; 24-3; 25-2; 26-4; 27-2; 28-1; 29-1; 30-3; 31-3; 32-3; 33-1; 34-2; 35-3; 36-1; 37-1; 38-2; 39-2; 40-2; 41-3; 42-3; 43-2; 44-3.

రచయిత: కె. గోవర్ధన్ రెడ్డి